అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి: 04 సంచిక: 215 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 14 శనివారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




## కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్?

తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆశావహులు ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయడానికి చూపించడానికి ఖాళీగా ఉంచారు. అందరికీ టార్గెట్లు పెట్టి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. వారంతా ఇపుడు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరు స్థానాల్లో భర్తీ చేస్తే.. ఇక పదువులు రావని అసంతృప్తి చెందే వారు ఉంటారు. అందుకే.. ఒకటి, రెండు ఖాళీగా ఉంచి కనీసం నాలుగు మంత్రి పదవుల్నైనా భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. ఇదే టార్గెట్‌తో ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

### నాలుగు పదవుల భర్తీ దిశగా అడుగులు
### అదే టార్గెట్‌తో సీఎం ఢిల్లీ పర్యటన
### గతంలోనే జాబితా సమర్పించిన రేవంత్ రెడ్డి
### కేబినెట్ బెర్త్ కోసం ఆశగా పలువురు సీనియర్లు
### ఎవరికి ఛాన్స్ వస్తుందనేది సస్పెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధాన లక్ష్యం.. కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం. ఇందు కోసంఆయన చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోంది. పాలన గాడిలో పెట్టుకుంటున్నారు. ఈ సమయంలో

మిగతా 2లో


వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు
## జాబితాలో శ్రీశైలం దేవస్థానం
### ధృవీకరణ పత్రం అందజేసిన సంస్థ ప్రతినిధి

లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో శ్రీశైల దేవస్థానానికి స్థానం కల్పించబడింది.ఈ మేరక ఆ సంస్థ దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ సంబంధిత ధృవీకరణ పత్రాన్ని దేవస్థానానికి అందజేశారు.

2



రేవంత్ విసిరే రాళ్లు..
## రేపటి మా ప్రభుత్వానికి పునాది
### మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు..
### మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం..
### మాజీ మంత్రి హరీశ్‌రావు



ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

2

హైడ్రా రద్దు చేయాలంటూ
## హైకోర్టులో పిటిషన్
### విచారణ జరిపిన న్యాయస్థానం
### కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు

నగరంలో చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమిస్తూ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాను రద్దు చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

2



## సెల్లార్ నిర్మాణాలకు చెల్లు.. !
### సెల్లార్లపై నగరవాసులపై ఫిర్యాదులు పురపాలక శాఖ కీలక నిర్ణయం
### సెల్లార్ల స్థానంలో స్టిల్ట్‌లకు అనుమతి
### నిర్మాణ అనుమతుల నిబంధనలు సవరించే అవకాశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13,** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను ఇప్పటికే హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాలు కూల్చేస్తున్నారు. ఇక నగరంలో చేపట్టే నిర్మాణాల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకునే దిశగా పురపాలక శాఖ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా.. నగరంలో సెల్లార్ల నిర్మాణానికి స్వస్తి పలకాలని భావిస్తున్నారు. బహుళ అంతస్తుల్లో వెహికల్ పార్కింగ్ కోసం ఈ సెల్లార్ల నిర్మాణాలను చేపడుతున్నారు.అయితే ఈ సెల్లార్లపై నగరవాసులపై ఫిర్యాదులు వస్తున్నాయి. వర్షాకాలంలో సెల్లార్లలో వర్షపు నీరు చేరి ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మోటార్లతో నీటిని తోడి రోడ్లపైకి వదులుతున్నారు. ఈ సెల్లార్ల నిర్మాణాలకు చాలా లోతు తవ్వాల్సి వస్తుండటంతో అందులో నుంచి వచ్చే మట్టితో పాటు పక్క బిల్డింగ్‌ల వారికి సమస్యగా మారుతుంది. ఇక హైదరాబాద్ నగరం భూకంప ప్రభావిత ప్రాంతాల జోన్‌లో ఉన్నట్లు కొన్ని నివేదికలు బయటపడ్డాయి. పలు ప్రాంతాల్లో భూకంపాలకు

మిగతా 2లో

## సాగు భూములకే రైతుభరోసా
### సాగు భూములకే రైతుభరోసా
### పది ఎకరాల వరకే పెట్టుబడి సాయం
### తెల్లకార్డులేని రైతులకు నెలాఖరులోగా మాఫీ
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

2

## వరద నష్టం 10,032 కోట్లు
### మున్నేరు రిటెయినింగ్ వాల్‌కు నిధులివ్వండి..
### ఎన్డీఆర్ఎఫ్ నిధులున్నా వాడుకునే పరిస్థితి లేదు
### మున్నేరు రిటెయినింగ్ వాల్‌కు నిధులివ్వండి
### కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## సాగు భూములకే రైతుభరోసా

**ఉండవెల్లి, సెప్టెంబర్ 13 :** సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో సాగు చేయని భూములకూ పెట్టుబడి సాయం అందించారని, కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం అలా చేయదని స్పష్టంచేశారు.రైతుబంధు పథకం పేరును రైతు భరోసాగా మారుస్తున్నట్టు ప్రకటించారు .అందుకనుగుణంగా మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసి జిల్లాలో సమావేశాలు నిర్వహించి రైతులు, మేధావుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరిస్తామని చెప్పారు. త్వరలోనే రైతుభరోసా మార్గదర్శకాలు విడుదల చేసి పది ఎకరాల వరకే పెట్టుబడి సాయం నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు.గత డిసెంబర్‌లో తమ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు నిధులు జమ చేసినట్టు తెలిపారు. అధికారంలోకి రాగానే రైతుబంధు మార్పులకు అవకాశం దొరకలేదని అన్నారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందినట్టు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రూ.2 లక్షల్లోపు ఉన్న 22 లక్షల మంది కర్షకులకు రుణమాఫీ అమలు చేశామని అన్నారు.

తెల్లరేషన్ కార్డు లేని రైతులకు సైతం ఈనెలాఖరులోగా రుణమాఫీ నిధులు జమ చేస్తామని చెప్పారు. రూ.2 లక్షలకుపైగా రుణం తీసుకున్న రైతులు తమ బ్యాంకు ఖాతాల్లో రూ.2 లక్షలకుపైనున్న లోన్ డబ్బు చెల్లిస్తే మాఫీ వర్తింపజేస్తామని స్పష్టంచేశారు. రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని, అందరికీ వందశాతం మాఫీ చేసి తీరుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్:** నగరంలో చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమిస్తూ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాను రద్దు చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చి జీవో 99ను ఛాలెంజ్ చేస్తూ లక్ష్మీ అనే మహిళ పిటిషన్ ఫైల్ చేశారు. దీనిపై హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. హైడ్రా ఏర్పాటు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని పిటిషనర్ వాదించారు. జిహెచ్ఎంసి యాక్ట్ ప్రకారం వాటి అధికారులను మరొక అధికారికి ఇవ్వకూడదని తెలిపారు.జిహెచ్ఎంసికి ఉన్న అధికారులను హైడ్రాకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జివో 99 ప్రకారం హైడ్రాకు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారి లేదా ప్రభుత్వ కార్యదర్శి అధికారిగా ఉండాలని కానీ ప్రస్తుతం హైడ్రాను ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారి కాకుండా ఉన్న వ్యక్తిని నియమించారని ప్రస్తావించింది. వాదనల అనంతరం ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## పండగల నేపథ్యంలో రాజకీయ ర్యాలీలు మానుకోవాలి

**హైదరాబాద్**వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా రాజకీయాల ర్యాలీలకు అనుమతి లేదు. గణేష్ ఉత్సవాల టైంలో మూడు కమిషనరేట్ల పరిధిలో ఎవ్వరు రాజకీయాలు మానుకోవాలి. రాజకీయాలకు అనేక వేడుకలు ఉంటాయి. ముస్లీం పండుగలు వరుసగా వచ్చిన సందర్భంలో రాజకీయాలు చేయొద్దు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రెచ్చ గొట్టే విధంగా ఎవ్వరు మాట్లిడినా చట్ట పరంగా చట్టాలుంటాయి. సంఘ విద్రోహ చర్యల మీద కఠినంగా ఉండాలని ఇప్పటికే సీఎం ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు కూడా సహకరించాలని అన్నారు.

## ఇక సెల్లార్ నిర్మాణాలకు చెల్లు..!

ఆస్కారం ఉన్నట్లు ప్రభుత్వం కూడా గతంలోనే గుర్తించింది. అటువంటి చోట్ల సెల్లార్ల నిర్మాణాలు చేపడితే ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ఇక నుంచి నగరంలో చేపట్టే సెల్లార్లను అనుమతించక కూడదని ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ అంశంపై మున్సిపల్ చట్టంలోని బిల్డింగ్ నిర్మాణ అనుమతుల నిబంధనలను సవరించనున్నట్లు తెలిసింది. అయితే బహూళ అంతస్తుల్లో పార్కింగుకు సెల్లార్ల స్థానంలో స్టిల్ట్‌లను చేపట్టాలని అధికారులు డిజైన్‌లో సవరణలు సూచిస్తున్నారు. సెల్లార్లు తవ్వకుండా భూమి నుంచే పార్కింగ్ కోసం నిర్మాణాలు చేపట్టడాన్ని స్టిల్ట్ అంటారు. ఈ స్టిల్ట్ స్టిల్ట్ నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని భావిస్తున్నారు. ఆ మేరకు నిర్మాణ ఎత్తులో యజమానులకు వెసులుబాటు కల్పించాలని డిసైడ్ అయ్యారు.అయితే ఈ స్టిల్ట్‌ల నిర్మాణాలకు కమర్షియల్ భవనాల నిర్మాణదారులు ఆసక్తి చూపటం లేదని తెలిసింది. కమర్షియల్ బిల్డింగుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు భారీగా డిమాండ్ ఉంటుంది. ఆ స్థానంలో పార్కింగ్ సదుపాయం కల్పిస్తే నష్టపోతామన్న భావన వారిలో వ్యక్తమవుతోంది. అయినా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా స్టిల్ట్ విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.

## కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ?

కీలకమైన హోం, విద్య వంటి శాఖలకు పూర్తి స్థాయి మంత్రులు లేరు. విధేయులకు ఆ పదవులు కట్టబెట్టి మరింత దూకుడుగా వెళ్లాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ సీనియర్లు రకరకాల కాంబినేషన్లతో తెర ముందుకు వస్తూండటంతో.. హైకమాండ్ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది. తెలంగాణ కేబినెట్‌లో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆశావహులు ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయడానికి చూపించడానికి ఖాళీగా ఉంచారు. అందరికీ టార్గెట్లు పెట్టి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. వారంతా ఇప్పుడు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరు స్థానాల్లో భర్తీ చేస్తే.. ఇక పదువులు రావని అసంతృప్తి చెందే వారు ఉంటారు. అందుకే.. ఒకటి, రెండు ఖాళీగా ఉంచి కనీసం నాలుగు మంత్రి పదవుల్నైనా భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. ఇదే టార్గెట్ తో ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.క్యాబినెట్ విస్తరణలో తమకు చోటు దక్కుతుందని పలువురు సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, వినోద్ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. దళిత కోటాలో వీరిద్దరిలో ఒకరికి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తమ సీనియార్టీని గుర్తిస్తారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ..తమ తమ జిల్లాల్లో తామే ఉండటాన్ని ప్లస్ పాయింట్ గా ఎంచుకుంటున్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవుల కోసం.. హైకమాండ్ వద్ద తమ పలుకుబడిని ఉపయోగించుకుంటున్నారు. ఎవరికి చాన్స్ వస్తుందా అన్నది సస్పెన్స్ గానే ఉంది. రేవంత్ రెడ్డి తనకు విధేయులుగా ఉండేవారిని.. పాలనలో తన వేగాన్ని అందుకునే వారిని.. సామాజిక సమీకరణాల్ని చూసుకుని కొన్ని పేర్లు రెడీ చేసుకున్నారు. గతంలోనే ఆయన ఆ జాబితా సమర్పించారు. కానీ ఇతర సీనియర్ నేతల అభ్యంతరాలతో గ్రీన్ సిగ్నల్ రాలేదు. గతంలో ఆగిపోయినా.. తాను అనుకున్నట్లుగానే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్ పదవి ఇప్పించుకున్నట్లుగానే మంత్రి పదవుల విషయంలోనూ తాను అనుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా హైకమాండ్ ను ఒప్పించాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు జాబితాలో శ్రీశైలం దేవస్థానం

**శ్రీశైలం**శ్రీశైల దేవస్థానంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు జాబితాలో శ్రీశైల దేవస్థానానికి స్థానం లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో శ్రీశైల దేవస్థానానికి స్థానం కల్పించబడింది.ఈ మేరక ఆ సంస్థ దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ సంబంధిత ధృవీకరణ పత్రాన్ని దేవస్థానానికి అందజేశారు.ఈ ధృవీకరణపత్ర కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేశారు.కాగా శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టు గల అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు మొదలైన అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొారు.పరిపాలనా కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ధృవీకరణపత్ర అందజేత కార్యక్రమములో ముందుగా జ్యోతిప్రజ్వలన చేయబడింది.

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో శ్రీశైలక్షేత్రానికి చోటు లభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతల కారణంగా లండన్ వరల్డ్ రికార్డ్సు జాబితాలో ఆ సంస్థవారు శ్రీశైలాన్ని చేర్చినట్లుగా తెలుస్తోందన్నారు.అంతకు ముందు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ప్రారంభ ప్రసంగం చేస్తూ శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షేత్రం భూమండలానికి నాభిస్థానంగా పేరొందిందన్నారు. అదేవిధంగా శ్రీశైలక్షేత్రంలో పుణ్య తీర్థాలు, సహజ జలధారలు మొదలైనవన్నీ క్షేత్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు.అనంతరం లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజన్ మాట్లాడుతూ క్షేత్ర విశేషాలు, క్షేత్రంతో ముడిపడివున్న అరుదైన అంశాలు మొదలైనవాటి కారణంగా శ్రీశైలాలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.కార్యక్రమములో పలువురు దేవస్థానం యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ విసిరే రాళ్లు.. రేపటి మా ప్రభుత్వానికి పునాది

హైదరాబాద్ : ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కోకాపేట్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ంవంత్ రెడ్డి నగ్నంగా బయటపడ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయకలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

రాళ్లతో దాడులు చేయిస్తే భయపడుతారు అని అనుకుంటున్నావేమో.. మాకేం పోరాటాలు, ఉద్యమాలు కొత్త కాదు.. అరెస్టులు అంతకంటే కొత్తకాదు. 14 ఏండ్లు కొట్లాడి జైలుకు పోయినం, లాఠీ దెబ్బలు తిన్నాం.. పదవులను త్యాగం చేసి రాష్ట్రం సాధించాం. అందుకే తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తున్నాం. ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని హరీశ్‌రావు తెలిపారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఇటీవల 16వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి వస్తే.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలా బాధ్యతయుతంగా ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఆర్థిక సంఘానికి వివరించాం. నిధులు కావాలని అడిగాం. కానీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపించింది. మేం చెప్పినట్టు చెప్పలేకపోయింది. మాకు రాజకీయం ముఖ్యం కాదు.. రాష్ట్రం ముఖ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే బలమైన వాదన వినిపించాం. అది మాకు తెలంగాణ ప్రజలతో ఉన్న పేగు బంధం. మీరు గృహ నిర్బంధాలు చేసినా మా సంకల్పాన్ని నీరుగార్చలేరు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# వరద నష్టం 10,032 కోట్లు

### మున్నేరు రిటెయినింగ్ వాల్‌కు నిధులివ్వండి..

### ఎన్డీఆర్ఎఫ్ నిధులున్నా వాడుకునే పరిస్థితి లేదు

### మున్నేరు రిటెయినింగ్ వాల్‌కు నిధులివ్వండి

### కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో రూ.10,032 కోట్లు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉన్నదని చెప్పారు. వరద నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో సీఎం శుక్రవారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు తక్షణమే ఆర్థికసాయం అందించాలని కోరారు. వేలాది ఇండ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వివరించారు. ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠిన నిబంధనలు సడలించాలని కోరారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి రూ.1,350 కోట్లు అందుబాటులో ఉన్నా నిబంధనల ప్రకారం ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని సీఎం కోరారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతోపాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజల కోసం సమీపంలోని సురక్షిత ప్రాంతాల్లో ఇండ్లను కేటాయిస్తామని, వాటి నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కోరారు.

మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన ఘటనపై కేంద్ర నిపుణుల బృందంతో శాస్త్రీయ అధ్యయనం చేయించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, కేంద్ర బృంద సభ్యులు కల్నల్ కేపీ సింగ్, శాంతినాథ్ శివప్ప, మహేశ్‌కుమార్, నాయల్ కాన్సన్, రాకేశ్ మీనా, శశివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతులకు అండగా ఉంటాం: మంత్రి శ్రీధర్ బాబు

**దున్నేవాడిదే భూమి రైతులకు అన్యాయం చేయం కేఎల్ఆర్**

**భూ బాధితులతో మల్లాపూర్ వై ఏఆర్ గార్డెన్ లో సమావేశం**



అక్షర విజేత మహేశ్వరంఇందిరమ్మ హయాంలో ఇచ్చిన భూములను బీఆర్ఎస్ పాలనలో లాక్కున్నారని భూ బాధితులు మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్, ముందు వాపోయారు. బడంగ్ పేట కార్పొరేషన్ మల్లాపూర్ లో వై ఏ ఆర్ గార్డెన్ లో బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్ల రైతులతో సమావేశం అయ్యారు. కాసువాగు భూములకు దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా సాగు చేసిన భూములను లాక్కొని ప్రభుత్వ బిల్డింగ్స్, లేఅవుట్ వేస్తూ.. మా కుటుంబాలను రోడ్డు పాలు చేశారని బడంగ్ పేట, కుర్మల్ గూడ, గుర్రంగూడ దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థలాల పట్టాలు ఇచ్చి పోజిషన్ చూపించకుండా సర్టిఫికెట్లతో సరిపెడుతున్నారని లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబు, లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు.క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.కబ్జాదారులపై ఉక్కుపాదం మోపేందుకే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా హైడ్రాను తీసుకొచ్చామని మంత్రి శ్రీధర్ బాబు, అన్నారు. చెరువులు, పార్కులు ఎక్కడెక్కడ కబ్జాలు అయ్యాయో రిపోర్టు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, యల్మేటి అమరేందర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, బొక్క జంగారెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ సహా కాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



అక్షర విజేత, కొమురవెల్లి: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే తెలంగాణ ఉద్యమకారులు అందరు కలిసి గురువారం రోజు ఏదైతే హరీష్ అన్న పిలుపునిచ్చిండో అందరూ 11 గంటలకు హైదరాబాద్ కు రావాలని ప్రతి ఒక్కరూ ఆనాటి ఉద్యమ రోజులను తలపించేలా కూడగా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది. దీనిని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఖండిస్తున్నాం. ఎన్ని నిర్బంధాలు చేసిన మనం శుక్రవారం రోజు హైదరాబాద్కు చేరుకుందాం మండలానికి కొంతమందిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు కానీ ఒక ఊరికి వందమంది అయిన కదిలి పోదాం అక్రమ అరెస్టు అయినవారు మాజీ జడ్పిటిసి సిద్ధప్ప, రాసులాబాద్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, కిష్టపెట్ మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గీసా బిక్షపతి, యూత్ అధ్యక్షులు బూరుగు స్వామి, సీనియర్ నాయకుడు ముత్యం నరసింహులు గౌడ్, సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కృష్ణయ్య, దయ్యాల ఆంజనేయులు, తలారి కిషన్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదం మోపుతాం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లే ప్రయత్నం చేస్తుంది కేఎల్ ఆర్**



అక్షర విజేత మహేశ్వరంహైదరాబాద్ మహానగరం తోపాటు తెలంగాణ నలుదిక్కులు అభివృద్ధి చెందేలా ఆర్ఆర్ఆర్ , ఫోర్త్ సిటీ, విద్య-వైద్య రంగాలు లాంటి అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి, శ్రీకారం చుడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.అధికారం కోల్పోయామనే అక్కసుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని బీఆర్ఎస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు చేసుకుని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే కుట్రలు చేస్తున్నారని... వాటిని ఏమాత్రం సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ సహించబోదని హెచ్చరించారు. బిఆర్ఎస్, పాలనలాగా నిర్బంధాలు చేస్తే ప్రతిపక్ష నాయకులు రోడ్లపై తిరగలేరని కాంగ్రెస్ నేత గుర్తు చేశారు.ప్రజా సమస్యలపై విలువైన సూచనలు ఇస్తే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చెబితే ఇంత వరకు ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్, బయటకు రాలేదన్నారు కేఎల్ఆర్.ఫామ్ హౌస్ ఆదేశాలకు బీఆర్ఎస్ కార్యకర్తలు బలికావొద్దన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, హెచ్చరించారు.

# బస్సులో చెలరేగిన మంటలు ఆర్పిన కుకునూరుపల్లి పోలీసులు



అక్షర విజేత గజ్వేల్ :కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెదినీపూర్ బస్సు స్టేజ్ వద్ద ఆర్టీసీ బస్సు కరీంనగర్ డిపోకు చెందిన బస్సు నెంబర్ %ూ09%-7645 కరీంనగర్ నుండి సికింద్రాబాద్ వెళ్ళుచున్న బస్సులో ఇంజన్లో అకస్మాత్తుగా మంటలు/ పొగలు వస్తున్నాయని డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి బయలుదేరి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంటనే అందులో ఉన్న ప్యాసింజర్ అందర్నీ కిందికి దిగమని తెలపగానే అందరూ కిందికి దిగినారు. ఇంజన్లో నుండి మంటలు, పొగలు వస్తుండగా వెంటనే నీళ్లు తెప్పించి మంటలు ఆర్పినారు. బస్సులో ఉన్న ప్రయాణికులు పోలీసులు వచ్చి ఎలాంటి ప్రమాదం జరగకుండా వెంటనే స్పందించి మంటలు ఆర్పిన కుకునూరు పల్లి పోలీసులను అభినందించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కుకునూరు పల్లి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించినందుకు ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి, సిబ్బంది శేఖర్, శ్రీనివాస్, రాకేష్, వంశీ లను అభినందించారు.

# చికెన్ సెంటర్ ప్రారంభం



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి ప్రభు హోమ్స్ లోని నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ ఎల్లమ్మ చికెన్ సెంటర్, ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్. శ్రీ ఎల్లమ్మ చికెన్ సెంటర్ యజమాని ప్రవీణ్ గౌడ్,కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , బడంగ్ పేట్ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి , బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రేసు నర్సింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# దావత్ ఖాన్ గూడ లో భూ బాధితులకు న్యాయం చేయండి

**ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను కోరిన గుడ్ల శ్రీనివాస్**



అక్షర విజేత మహేశ్వరంతెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,శ్రీధర్ బాబు, తో బడం గ్ పేట్ సర్వే 02 దావూద్ ఖాన్ గూడ భూ పోరాటంలో దళితులను మ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పెట్టిన బాధల గురించి చెపుతూ కన్నీటీ ఎమోషనల్ అయి, నమస్కారం చేసిన గుడ్ల శ్రీనివాస్ మా భూమి మాకు ఇవ్వండి మంత్రి,ని కోరారు. కార్యక్రమంలో కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు

అక్షర విజేత నర్సంపేటనర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన బిఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలి.పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ ఎపిసోడ్, నిన్న సీపీ కార్యాలయం ఎదుట హరీష్ రావు నిరసన నేపథ్యం లో ఎక్కడికక్కడ ముఖ్య నేతల అరెస్టుల పర్వం. శాంతిభద్రతలు పరిరక్షించడం అంటే ప్రతిపక్షాలను అక్రమంగా నిర్బంధించి అధికార పార్టీ నేతలను ఉసిగొల్పడం కాదని మండిపాటు. ప్రజా పాలన ముసుగులో నియంత పాలన సాగుతుందని విమర్శ అక్రమ అరెస్టు లతో, నిర్బంధాలతో అణిచివేయ్యలేరని హెచ్చరించారు,



# లబ్ధిదారులకు మహాలక్ష్మి స్కీమ్ పత్రాల అందజేత...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణంలో మహాలక్ష్మి స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పథకం లబ్ధిదారులకు పౌరసరఫరాల శాఖ నుంచి అందిన పత్రాలను శుక్రవారం రేషన్ డీలర్ల ద్వారా అందజేశారు. అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా సబ్సిడీ సిలిండర్ కు సంబంధించి పూర్తి వివరాలు ఆ పత్రంలో పేర్కొన్నారు. సిలిండర్ అందిన తర్వాత నాలుగు రోజులలో సబ్సిడీ డబ్బులు అకౌంట్లో జమవుతాయని, జమ కాకపోతే 1967 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చనలు.



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట పట్టణంలోని మాధవ నగర్ కాలనీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పీటలు ఏర్పాటు చేసుకుని పసుపు కుంకుమలతో సామూహిక కుంకుమ అర్చనలు చేశారు. ఆర్యవైశ్య సంఘం, తిరుమలాపూర్ లోని శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో, పలు వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు నిరంతర కృషి

**పి ఆర్ టి యు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి**




**అప్సర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్ద శంకరంపేట్.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పిఆర్టియు నిరంతరం కృషి చేస్తుందని మెదక్ జిల్లా పిఆర్టియు గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో పదోన్నతి పొందిన మండల ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించారు.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు సంఘం ఎప్పుడు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశం.. ప్రధానోపాధ్యాయులు కంది రాజేశ్వర్ విట్టల్ విజయ్ కుమార్.. వేణు శేఖర్.. పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు చంద్ర ప్రకాష్ గోపి ప్రసన్న రామకృష్ణ గౌడ్ సత్యకుమార్ రాములు సంతోష్ పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల పోస్ట్ కార్డ్ ఉద్యమం

**పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి**

**పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి.**



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా ప్రతిరోజు వస్తున్నారు వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేయవలసి రావడం తో మొట్టమొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని విద్యార్థుల ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లి తండ్రులుముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు రాసిన పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేస్తూ పోస్ట్ బాక్స్ ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు కోసుల దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్ళడానికి మూడు గంటల సమయం పట్టడం బాధాకరమనిభారత, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఏ దేశం లో కూడా పాఠశాల విద్యార్థులుఇంటి నుండి బడి కి చేరడానికి మూడు గంటలు ప్రయాణించడం లేదనిరుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇబ్బందులనప్రభుత్వంపట్టించుకోవాలి అని అన్నారుఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం దళిత బహుజనులైతే అందులో 80% బాలికలని బడుగు బలహీన వర్గాల విద్యను, బాలికా విద్యను ప్రోత్సహించవలసినప్రభుత్వం బడికి వెళ్ళే విద్యార్థులకుబస్ కేటాయించకుండా వారి విద్యకుమోకాలడ్డటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వ తీరు వలన అనేక మంది విద్యార్థిని విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్నారని అదనపు బస్ కేటాయించి రుక్మాపూర్ మోడల్ స్కూల్ ను నిజమైన ఆదర్శ పాఠశాల గా నిలపాలని ముఖ్యమంత్రి కి, రవాణా మంత్రికి, జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్ జేరిపోతుల లక్ష్మి, సందనవేణి కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసిగంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్ ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్, మామిడి కనకయ్య దుర్మట్ల గంగరాజు, గుండె వెంకటేష్ ,బొగ్గుట్ల ముని పాల్గొన్నారు

# చెన్నారావు పేట సహకార సంఘం పై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి సమాచారాన్ని కోరిన సామాన్యుడు కుమారస్వామి



**అక్షర విజేత చెన్నారావుపేట**భారత రాజ్యాంగంలో సామాన్యుల హక్కుల కోసం అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం సామాన్యుల చేతిలో వజ్రాయుధం డిప్యూటీ సీఎం గారిని ఆర్టీఐ యాక్ట్ ప్రకారం సెక్షన్ 6(3) బదలాయించి టిప్యూటీ రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ తెలంగాణ హైదరాబాద్ గారికి ఆదేశల మేరకు కూడా చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం సీఈవో గారు ఉత్తర్వులు జరిచేసిన ఆదేశాలను చెవిన పెట్టకపోవడం క్రమశిక్షణ చర్యల కోసం డిప్యూటీ సీఎం గారిని %తీఱ% 2005 ద్వారా సొసైటీలో అవకతవకలు ఉండడం వలన తాను తనిఖీకి సహకరించకపోవడం లేదు నా యొక్క అభియోగం అవినీతి జరిగిందని ఆరోపణతో, ఆదేశాలు జరిచేసి సహకార సంఘం చెన్నారావుపేట సిఈఓ గారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది .నా దరఖాస్తు సంబంధించిన కోపరేట్ సొసైటీ తెలంగాణ హైదరాబాద్ కు సమాచారం దరఖాస్తుచేపట్టిన రోజువారి చర్యల గురించి మీ కార్యాలయంలో నా దరఖాస్తును ఎన్ని దినాల్లో పరిష్కరించారు ఈ ఆలస్యం చేసిన అధికారి పేరు దానికి గల కారణాలు తెలుపమని ప్రభుత్వ రైతు రుణమాఫీ పథకాలు ప్రజల కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం తెలంగాణ ఖజానాలో డబ్బులు లేనప్పటికీ విదేశాలలో అప్పులు తెచ్చి రైతులకు సమకూర్చే విష యంలో అవకతవకలు ఉన్నాయని డిప్యూటీ సీఎం ని ఆదేశాలుమంజూరు చేసి తనిఖీకి సహకరిస్తే పూర్తి న్యాయ విచారణ జరుగుతుందని ప్రార్థనతో కోరడం జరిగింది డిప్యూటీ రిజిస్టర్ కోఆపరేటర్స్ తెలంగాణ హైదరాబాద్ 27/2024 నాడు వరంగల్ డిసిఓ కార్యాలయానికి ఉత్తర్వులు మంజూరు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన కోపరేట్ సొసైటీ హైదరాబాదుకు సమాచారం కోరడం జరిగింది, ప్రభుత్వ నిధులగూర్చి సమాచారాన్ని కోరడం ప్రతి భారత పౌరుని హక్కు

# విద్యార్థులు పోటీతత్వంతో చదవాలి

**జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి**

**అక్షరవిజేత,పాపన్నపేట**విద్యార్థులు పోటీతత్వంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం పాపన్నపేటలో నవయువసేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదవాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.అంతకుముందు మండపం వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఏఎస్సై సంగన్న, మాజీ సర్పంచి గురుమూర్తి గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, చోటు, ఉపాధ్యాయులు నాగరాజు, నవయువ సేవా సంఘం సభ్యులు సురేందర్ సింగ్, ఆంజనేయులు, సాయి ప్రశాంత్, వికాస్, నితిన్, దిలీప్, శరత్, భాస్కర్, లింగం, శివాజీ, సంతోష్, అఖిల్,



తదితరులున్నారు.

# ఇందుర్తి లో ఆయుష్ యునాని ఆధ్వర్యంలో ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరం ..

**అక్షర విజేత: చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రోజున ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి 50 వయసు పై బడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ క్యాంప్ నందు రక్తపోటు, మధుమేహం,షుగర్, కీళ్ల నొప్పులు,నడుమునొప్పి, అర్శ మొలలు వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫార్హన ఖాతూన్, జిల్లా ప్రోగ్రాం అధికారి జి.ప్రవీణ్ కుమార్,పార్మాసిస్ట్ లు విద్య సాగర్,ఎం.ఎన్.ఓ రమేష్ ఎ.ఎన్.యం కవిత సూపర్వైజర్ హేమలత, ఆశ వర్కర్స్ లక్ష్మి, నాగ రాణి,కమల,గ్రామ ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత

# తెలంగాణకు ప్రతీక ఖైరతాబాద్ వినాయకుడు

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : తెలంగాణకు ప్రతీక హైదరాబాద్ లోని ఖైరతాబాద్ వినాయకుడని వినాయకుని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ గణేషుడుని దర్శించుకోని ప్రతేక పూజ, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఖైరతాబాద్ గణేషుడని దర్శించుకోవడం జరిగిందన్నారు. భారత దేశంలో అత్యంత ఎత్తయిన ఉత్సవ విగ్రహంగా పేరు పొందిన ఖైరతాబాద్ గణేష్ కు, లడ్డుకు ఒక ప్రతేక స్థానం ఉందని అన్నారు. ఆ గణేషుని ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఖైరతాబాద్ గణేష్ దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ ను, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రాంచందర్, ఇందూర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన ట్రెండ్స్ మచ్చ షోరూంను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నగరంలోని వినాయక్ నగర్ లో మన ట్రెండ్స్ మచ్చ మెన్స్ వేర్ ను శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ట్రెండ్స్ మచ్చ ఫ్యాషన్ మేన్స్ వేర్, నేటి తరనికి ఫ్యాషన్ కు అనుగునంగా ముఖ్యంగా యువకులకు ఆకర్షించే విధంగా రెడీమేడ్ షర్ట్స్, టీషర్ట్స్, ఫార్మల్ పాయింట్స్ ఉన్నాయని అన్నారు. వ్యాపారంలో నాణ్యత నిబద్ధతో ఉంటే భవిష్యత్ లో ఉన్నత స్థాయికి వెళ్లొచ్చని అన్నారు. రాహుల్, వందన్, అభిలాష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. రోలెక్స్ మెన్స్ వేర్ ప్రారంభం... నగరంలోని వీక్లీ బజార్ లో రోలెక్స్ ఫ్యాషన్ మెన్స్ వేర్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోలెక్స్ మెన్స్ వేర్ యువకులకు, సామాన్య మధ్య తరగతి కుటుంబానికి అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరలకె మెన్స్ వేర్ వ్యాపారం ప్రారంభించరని, ర్లోటక్స్ మేన్స్ వేర్ ఇది రెండొవ షోరూం కాగా దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాక్షించారు.



త్వరలోనే మరిన్ని షోరూమ్లను తక్కువ ధరలకే అందించాలని, మూడో షోరూంను కూడా ప్రారంభించాలని ఈ రోలెక్స్ మెన్స్ వేర్ నిర్వాకుడు మహేష్, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, 23వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు, హరీష్, కృష్ణ, బాబీ సింగ్, శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

నివాళులర్పించిన బత్తుల

అక్షర విజేత బూర్గంపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం బూర్గంపాడు మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల మాట్లాడుతూ, పీడిత ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని వెచ్చించి దేశ రాజకీయాల్లో వామపక్ష నేతగా అత్యంత కీలక పాత్ర పోషించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం అత్యంత బాధాకరమైన విషయం.ఆయన మృతి పీడిత ప్రజలందరికి తీరని లోటును మిగుల్చుతుంది.వామపక్ష భావజాలంతో విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి దేశాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా నిలిచారు.మేధావిగా ఆర్థికవేత్తగా వక్తగా రాజకీయ విశ్లేషకుడిగా.రాజ్యసభ సభ్యుడిగా నిరంతరం పేద ప్రజల పక్షం వహించారు. తెలుగు వాడైన ఏచూరి ప్రజల పక్షాన నిలిచి



జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజల గౌరవం మరింత పెంచారు.వామపక్ష నేతగా జాతీయ రాజకీయాల్లో పీడిత, తాడిత ప్రజల గొంతుక గా నిలబడిన ఏచూరికి సిపిఎం పార్టీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రమణయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాపినేని సరోజన, ఎస్.కె అబీదా కనకంవెంకటేశ్వర్లు.రాయల వెంకటేశ్వర్లు.కందుకూరు నాగేశ్వరావు. కొవ్వలూరి నాగమణి.ఎస్ కె పాషా రావులపల్లి ఈశ్వరయ్య. తదితరులు పాల్గొన్నారు,

# 15న పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

-డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : హైదరాబాద్ లోని కాంగ్రెస్ భవన్ లో ఈ నెల 15న పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలను చెపట్టనున్నట్లు, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావలని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడం పట్ల జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ లోని గాంధీభవన్ నందు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చిన్న కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి అని, కావున జిల్లా నుండి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి భారీ ఎత్తున కార్యకర్తలు ప్రజలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. హైదరాబాద్ కు వెళ్లడానికి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బాధ్యులు ఆధ్వర్యంలో మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో జన సమీకరణ జరుగుతుందని, ఎప్పటికప్పుడు నియోజకవర్గ బాధ్యులను నాయకులు సంప్రదించాలని కోరారు.



# బహిలంపూర్ లో గణనాధునికి ఘనంగా పూజలు

అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా ములుగు మండలం బాహిలంపూర్ గ్రామంలో శుక్రవారం రోజు వినాయక



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ములుగు మండలం యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ కుటుంబ సమేతంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని,ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



అక్షరవిజేత కోదాడ సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని నయా నగర్ బృందావన్ ప్లే స్కూల్ పక్కన ఉన్న శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు.. రమణారెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాము,శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్, వినోద్ కుమార్, అభి, రవి, వెంకటేశ్వర రెడ్డి, మల్లేశ్వరి, సుధా, నాగలక్ష్మి, ఉన్నారు..

# ఏదైనా ఎమర్జెన్సీ అయితే అధికారులు అందుబాటులో ఉంటారు

గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల అవగాహన సదస్సు ఏర్పాటు

పాల్గొని మాట్లాడిన తహశీల్దార్, ఎస్సై

అక్షరవిజేత కోదాడ. శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో వినాయకుని నిమజ్జనం జరుపుకోవాలని తహసిల్దార్ హిమబిందు, ఎస్సై నవీన్ కుమార్, అన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ...గ్రామాల్లో వినాయకుని ఊరేగింపు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అన్నారు. పర్మిషన్ లేకుండా డీజే లు పెడితే బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. నిమజ్జనం రోజు జాగ్రత్తగా ఉండాలని కమిటీ సభ్యులను కోరారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ జానకిరామ్ రెడ్డి వివిధ గ్రామాల కార్యదర్శులు మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు...



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు క్యాసారం గ్రామానికి చెందిన పంజాల లింగం గౌడ్ గత వారం రోజుల క్రితం మృతి



చెందాడు. శుక్రవారం క్యాసారం గ్రామ యువకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించి 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మోపాల్ మండలం కంజర మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.సత్యనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు మనోజ్, ప్రమోద్ ఇద్దరు విధ్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



# ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ప్లాజా గణనాథుడి సన్నిధిలో సిబ్బంది అన్నదాన కార్యక్రమం

**ఐఆర్బి కంపెనీ సిటిసి విష్ణుమూర్తి ని సన్మానించిన హేమంత్ గౌడ్**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం తుక్కుగూడ,ఔటర్ రింగ్ రోడ్డుపై గత పది సంవత్సరాలుగా గణేష్ని సేవలో స్మరిస్తూ నిమగ్నమైన నిర్వాహకులు టోల్ సిబ్బంది సభ్యులు.10 సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రులు ప్రారంభమైనప్పటి నుండి ఔటర్ రింగ్ రోడ్ లో వివిధ టోల్ ప్లాజాలో అన్నదాన కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న టోల్ సిబ్బంది సభ్యులు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఎగ్జిట్ 14 టోల్ ప్లాజా లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఐఆర్బి కంపెనీ సిటిసి కృష్ణమూర్తి, సునీల్ సింగ్ ,అఖిల్ సింగ్, బబ్లు సింగ్ అఖిల్ సిం,గ్ విశ్వజిత్ సింగ్, మయూర్ జాదవ్, పాల్గొని నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. నిత్యం రోడ్డుపై రాకపోకలతో ఉండే సభ్యులు భగవంతుని సేవలో స్మరిస్తూ ఇలాంటి పూజా కార్యక్రమాలు సమాజం ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పి ఆర్ బి సి పి సి కృష్ణమూర్తి, తెలిపారు ఈ కార్యక్రమంలో హేమంత్ గౌడ్, రాజేందర్ ,నగేష్ కేదార్నాథ్, భాస్కర్ గౌడ్, ఆది నాయక్, హరి, ఇతర టోల్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు



# గ్రామీణ ఆర్ఎంపి పి.ఎం.పి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలి

**బిజెపి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ నరసింహ్ రాములు**

**అక్షర విజేత నర్సంపేట** గ్రామీణ ఆర్.ఎం.పి. పి ఎం పి లపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను నిలిపివేసి వారికి అన్ని విధాల శిక్షణలు ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేయాలి... గత కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కొంతమంది ఆర్ఎంపీలకు విడతల వారిగా శిక్షణలు ఇవ్వడం జరిగింది మరికొంతమంది ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వవలసి ఉండగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు.. మరణించినారు.. గ్రామీణ ప్రాంతంలో ఆపద వస్తే సామాన్య మానవునికి మొదట గుర్తొచ్చేది ఆర్.ఎం.పి.ఎంవైద్యులు అనేది ప్రభుత్వం మర్చిపోకూడదు. ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ శాఖల అధికారులు ఆర్ఎంపీల వైద్యం చేసుకున్నారని గుర్తుంచుకోవాలన్నారు.... అప్పుడు లేని నిబంధన ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నాము కరోనా కష్టకాలంలో ప్రభుత్వ అధికారులు ఎవరు దగ్గర పోలేని స్థితిలో ఉన్న ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గ్రామీణ ఆర్ఎంపీలే ప్రాథమికంగా చికిత్సలు అందించి సంబంధిత వైద్యుల దగ్గరికి తీసుకెళ్లి వర్కా ప్రాణాలు కాపాడిన



ఘనత వారిదే ప్రస్తుతరణములో సామాన్య మానవుడు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించలేక చేసుకోలేక డబ్బులు ఉండి లేక గ్రామీణ ప్రాంతాల్లో చేసుకుంటున్నారు మారుమూల ప్రాంతంలో యాక్సిడెంట్ అవుతే గాయమవుతే ప్రభుత్వ దావఖానకు వచ్చేవరకు ఆ బాధితుని పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి అట్టి గ్రామీణ వైద్యుడు ప్రాథమిక చికిత్స చేసి దావఖానకు పంపించేందుకు రాత్రనకా పగలనకా కష్టపడుతున్నాడు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులపై దాడులు నిలిపివేసి వారి న్యాయమైన కోరికలను డిమాండ్లను తీర్చాలి ప్రభుత్వం అధికారులు చేసే దాడులను నిలిపి వేసే దిశగా ఆదేశాలు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం,

# మర్కూక్ మండల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**కాంగ్రెస్ రజాకార్ల పాలన మానుకోవాలి**

**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులను మర్కూక్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.గురువారం రోజున హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన నేపథ్యంలో,శు క్రవారం పెద్ద ఎత్తున అరికేపూడి గాంధీ ఇంటికి భారీ ర్యాలీగా వెళ్ళాలి అని హరీష్ రావు,కౌశిక్ రెడ్డి,పిలుపు ఇవ్వడంతో శు క్రవారం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మాజీ సర్పంచ్ లు భాస్కర్,అశోక్, సుధాకర్,గడ్డం ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ స్వామి,నాయకులు మ్యాకల శ్రీనివాస్,గీస్ మల్లేష్,రాజు, కృష్ణ,శేఖర్,పరశురాం లను ముందస్తు అరెస్టు చేసి మర్కుక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ



సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ విమర్శలు తప్పు,రాజకీయ దాడుల సంస్కృతి లేని తెలంగాణలో నేడు రాజాకార్ల పాలన కనిపిస్తుందని, ఎమ్మెల్యే ఇంటిపై రాళ్లతో దాడి చేయడం,భౌతిక దాడులకు పాల్పడడం సరికాదని,అక్రమ అరెస్టులు ఎన్ని చేసిన ఆగేది లేదని ఇది ఇలాగే కొనసాగితే ధర్నాలు రాస్తారోకులు చేసి కాంగ్రెస్ గద్దె దింపుతమని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**ధర్నాలు రాస్తారోకోలు చేస్తారని ముందస్తు అరెస్టులు**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య**

**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నయీమ్ ను, ఆ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం, అలాగే అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి మండల పార్టీ నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు.కోదాడ, అనంతగిరి మండల నాయకులు, ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తారని ముందస్తుగానే బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో మారలేదు, బిఆర్ఎస్ లోనే ఉన్నాను అని చెప్పడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పందించి మీ ఇంటి




ముందు బిఆర్ఎస్ జెండా ఎగరవేసి, కండువా కప్పి కేసిఆర్ వద్దకు తీసుకువెళ్తా అని చెప్పారు. దానిని జీర్ణించుకోలేక అరికెపూడి గాంధీ అతని అనుచరులు కాంగ్రెస్ గుండాలు అందరితో కలిసి కౌశిక్ రెడ్డి ఇంటి మీద కోడిగుడ్లతో టమాటాలతో దాడి చేసి ఇంటిని ధ్వంసం చేసి కౌశిక్ రెడ్డి ను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పార్టీ నాయకులు ఆందోళనలు చేస్తారేమోనని రాత్రికి రాత్రే హౌస్ అరెస్ట్ చేశారని మండల అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సుందరబాబు, ఇమ్రాన్ ఖాన్, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యబోస్, ప్రచార కార్యదర్శి సైదా, మండల నాయకులు వీరయ్య, వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, మట్టపల్లి సైదులు,గరిడేపల్లి సైదులు, శ్రీను, కస్సు, శ్రీనివాస్, సుధాకర్, లక్ష్మీనారాయణ, చార్లెస్, ధనవంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీ లో వినాయకునికి పూజలు నిర్వహించిన కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించి ప్రసాద వితరణ



గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. శు క్రవారం నాటి పూజలలో జిల్లా పాలనాధికారి పాల్గొని, ప్రసాదాన్ని స్వీకరించారు. పూజా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కోదాడ కిట్స్ ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ది బెస్ట్ కాలేజ్

**విద్యార్థినికి ఉద్యోగం ఉపాధి కల్పించడమే యజమాన్యం ధ్యేయం**

**కిట్స్ మహిళలలకే ఒక ప్రత్యేక గుర్తింపు**

**విద్యార్థిలకు అవగాహన సదస్సు కల్పించిన కీట్స్ విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ నీల సత్యనారాయణ**



అక్షరవిజేత కోదాడ. కోదాడ. కిట్స్ కాలేజ్ ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ది బెస్ట్ కాలేజ్ అని కోదాడ కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ శివారులో ఉన్న కిట్స్ కాలేజీలో బిటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. అనంతరం మాట్లాడుతూ..ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు.కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు మాట్లాడుతూ..కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ మాట్లాడుతూ.. కళాశాలలో అర్హత కలిగిన విద్యార్థులతో పాటు ల్యాబ్లు, డిజిటల్ లైబ్రరీ, వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.కళాశాల పూర్వ విద్యార్థి ని మర్రి వెంకట రమణ, ప్రభుత్వ విభాగం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ మరియు కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ లో ఉన్నతాధికారి గా ఎంపిక అయినా సందర్భంగా కళాశాల చైర్మన్ అభినందనలు తెలిపి ఘనంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో కృష్ణారావు, హెచ్ ఓడీ లు ఎన్ రమేష్,నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, ఎజాజ్ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపి ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న కేసీఆర్

**–డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**



అక్షర విజేత, నిజామబాద్ సిటి : బిఆర్ఎస్ నాయకులు కౌశిక్ రెడ్డి చేసిన వాక్యాలు తెలంగాణ, ఏపి ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్నాయని, ఈ వ్యాఖ్యాలకు మాజీ సీఎం కేసీఆర్ ఆజ్యం పోసుతున్నట్లు తెలుస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ వాసులకు, ఇక్కడ సెటిల్ అయిన వారికి మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎక్కడ విగాతం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని, దీనిని కేసీఆర్ గమనించాలని ఆయన కోరారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్ కు సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్, కౌశిక్ రెడ్డి విషయంలో, అరికెపూడి గాంధీని సెటిలర్ అంటూ మాట్లాడిన విషయంలో మీరు ఎందుకు ఖండించడం లేదని, ఆ వ్యాఖ్యాలతో కేసీఆర్ పాత్ర ఎంత ఉందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్ పైన సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్ మాటలు నమ్మి ఇక్కడ సెటిల్ అయిన వాళ్ళందరూ బిఆర్ఎస్ కు ఓట్లు వేసి గెలిపించారాని, కానీ ఇప్పుడు కౌశిక్ రెడ్డి రూపంలో కేసీఆర్ రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఎంత ప్రయత్నించిన రాష్ట్రంలో అల్లర్లు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడుతుందని అన్నారు. హరీష్ రావు, పోలీసులపైన చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, గడిచిన పది సంవత్సరాలు పోలీసులను బిఆర్ఎస్ నాయకులు ఆనిచివేశారని అన్నారు. ఇప్పుడు పోలీసులకు ప్రజాస్వామ్యంగా పనిచేసే హక్కు లభించిందని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నిన్నటి నుండి సన్నాయి నొక్కులు నోక్కుతున్నాడని, కౌశిక్ రెడ్డి మాటలు సరైనవని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, నిజంగా ప్రశాంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి వాక్యాలు సరైనవి అనిపిస్తే అది తమ పార్టీ నిర్ణయం మేరకే జరిగిందని బయటకి వచ్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. లేదంటే మాజీ సీఎం కేసీఆర్ దగ్గరికి వెళ్లి కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్ నందన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, హుస్సేన్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి లో పూడ్చిన శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం

అక్షర విజేత,నారాయణఖేడ్ :
కన్న కొడుకే కొట్టి చంపాడని అనుమానం : బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తుసంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కా పల్లి గ్రామంలో 50 ఏళ్ల రాజమ్మ అనే మహిళ మృతి చెందగా గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అయితే రాజమ్మను ఆమె కుమారుడు బంటు శ్రీనివాస్ కొట్టి చంపాడని అనుమానిస్తూ మృతురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు డీఎస్పీ వెంకటరెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో పూడ్చిన శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. డీఎస్పీ వెంట నారాయణఖేడ్ సిఐ శ్రీనివాసరెడ్డి , ఎస్ఐ పి.వి .చరణ్ రెడ్డి పోస్టుమార్టం ప్రక్రియలో పాల్గొన్నారు. కాగా రాజమ్మ కుమారుడు బంటు శ్రీనివాస్ జులాయి గా తిరుగుతూ మద్యానికి బానిసైనట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తల్లిని కొట్టి చంపి దారుణానికి పాల్పడినట్టు చెప్తున్నారు. బంధువులకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. పి.వి. చరణ్ రెడ్డి తెలిపారు.



# మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తికి సామాజిక సేవ చేయాలని కోర్టు తీర్పు

అక్షర విజేత, నిజామాబాద్ క్రైం : మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తికి ఒక రోజు సామాజిక సేవా చేయాలని జిల్లా కోర్టు తీర్పును వెలువరించింది. నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా హైదరాబాద్ కు చెందిన శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామానికి బత్తిని నవీన్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు దొరికాడు. అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి నిజామాబాద్ స్పెషల్ జ్యుడిషియన్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అజ్మీరా సాకేత్ కుమార్ (ట్రైనీ కలెక్టర్) ముందు హాజరుపరిచారు. ఆయన నూతన క్రిమినల్ చట్టాలను పరిగణలోకి తీసుకుని నవీన్ కుమార్ కు ఒక రోజు సామాజిక సేవా చేయాలని తీర్పు వెల్లడించారు. డిచ్ పల్లి మండలంలోని మానవతా సదన్ లో ఒక రోజు సామాజిక సేవా చేయాలని తీర్పునిచ్చారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మాజీ ఉపసర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు బూత్ పురం మైపాల్, న్యాయవాది ప్రవీణ్, నాగభూషణం, మూసుకు రమేష్, దడువే శ్రీధర్ పలువురు నాయకులు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.




# బాలుని ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు రాకేష్ 12 సంవత్సరాలు గల విద్యార్థి గత రెండు రోజుల క్రితం తప్పిపోయాడని, ఈ బాలుడు ఎవరికైనా కనిపిస్తే బాల్కొండ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712659756 కు లేదా 8712659860 ఈ సెల్ నెంబర్లకు సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలని బాల్కొండ ఎస్సై బి.నరేష్ కోరారు. ఈనెల 11వ తేదీన చిట్టాపూర్ గ్రామంలో రాత్రి 7 గంటల సమయంలో వినాయకుడిని తిలకించడానికి గ్రామంలోకి వెళ్లాడని తిరిగి ఇంటికి రాలేదని, దీంతో తమ కొడుకు తప్పిపోయారని బాలుని తల్లి కచ్చు భాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు

అక్షర విజేత మహేశ్వరంప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,ప్రజా ప్రతినిధుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా చేపట్టిన ఉద్యమాలను అక్రమ అరెస్టులతో అనచివేయలేరు హుజురాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,పై నిన్న జరిగిన దాడికి నిరసనగా మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన, కార్యక్రమాలకు ప్రయత్నించగా మహేశ్వరం పోలీసులు కార్యక్రమాన్ని భంగపరుస్తూ అక్రమంగా అరెస్టు చేశారు,ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అనచివేయలేరు,రానున్న రోజుల్లో ప్రజనాయకురాలు మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, ఆదేశాలతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరింత పటిష్టమైన ఉద్యమాలు చేపడతాం.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు



బి ఆర్ ఎస్ నాయకులు

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** మనూర్ మండల కేంద్రంలో తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ కు నిరసనగా హైదరాబాద్ బయలుదేరిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, మాజీ జడ్పిటిసి నాగేందర్ సి హెచ్ చంద్రకాంత్, ఆశయ, సమ్మీ,వజీడ్ మియా, వడ్ల సంగన్న, ఇంతియాజ్,సి హెచ్ . గుండప్ప ని మనూర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధం చేశారు.

వారు మాట్లాడుతూ మా అరెస్టులతో ఈ పోరాటాన్ని ఆపలేరని తెలంగాణలో మరో పోరాటం మొదలు కాబోతుందని తెలిపారు.

## గ్రామాలు పరిశుభ్రం ఉంటనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు



**అక్షర విజేత,నారాయణఖేడ్:** నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా చేయని పనులు పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి గ్రామంలో పిచ్చి మొక్కలను జెసిపి ద్వారా తొలగించారు. గ్రామంలో మురికి కాలువలు నిండి రోడ్లపై ప్రవేశిస్తు ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో మురికి కాలువలను శుభ్రం చేయించారు. గ్రామంలో విద్యుత్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి విద్యుత్ దీపాలను అమర్చారు. ఒకసారిగా గ్రామంలో గల్లి గల్లి లో పిచ్చి మొక్కలను తొలగించారు. డెంగు, మలేరియా, టైఫాయిడ్, వ్యాధులపై ప్రత్యేక గ్రామంలో అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడ మురికి కాలువలు నిలువగా ఉండే విధంగా చూడరాదని గ్రామస్తులకు తెలిపారు.గతంలో ఇలాంటి పనులు చేయరా అని గ్రామస్తులు గ్రామాల పరిశుభ్రతపై అడిగితే గ్రామపంచాయతీలో డబ్బులు లేవని గత పంచాయతీ సెక్రటరీ సమాధానం చెప్పే వారన్నారు. ఇప్పుడు గ్రామానికి వచ్చిన నూతనగ్రామపంచాయతీ కార్యదర్శి. గ్రామంలో గ్రామ అభివృద్ధి బాటలు వెయ్యడంపై గ్రామపంచాయతీ కార్యదర్శి పై ప్రశంసలు కురిపిస్తున్న గ్రామ ప్రజలు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**అక్షర విజేత,నారాయణ ఖేడ్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని అరెస్ట్ చేసిన నేపథ్యంలో నేడే తెలంగాణ బందుకు బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ నాజీబ్, వైస్ చైర్మన్ పరశురాం కౌన్సిలర్ విట్టల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్, బిఆర్ఎస్ యువ నాయకులు సాయి యాదవ్ ని నారాయణఖేడ్ స్టేషన్ పరిధిలోని పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు.వారు మాట్లాడుతూ మా అరెస్టులతో రేపటి బందు ఆగదు అని నేడే వేలాదిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బందును నిర్వహిస్తారని తెలిపారు.




# విద్యతోనే మార్పు అభివృద్ధికి కృషి

**-సాంకేతిక విద్యతోనే విద్యార్థికి బాటలు**

**-కార్పొరేట్ పాఠశాలకు దీటుగా**

**ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి**

**అక్షర విజేత,నారాయణఖేడ్ :** విద్యార్థులు పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో ఎదగాలంటే కంప్యూటర్ విద్య అవసరం ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలతో ముందుకెళ్తున్నారు. విద్య వ్యవస్థ పైన తన వంతు ఆర్థిక గంగా సేవానందిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు మార్చే విద్య కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి ముందుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి అభినాతి కోసం ఎటువంటి అవకాశం వచ్చిన వినియోగించుకొని సేవలందిస్తున్నారు.

చిన్నతనం నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా కంప్యూటర్ విద్యను ప్రారంభిస్తున్నారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో మూడు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య బోధనకు ప్రారంభించారు. హైదరాబాద్‌లోని బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా నారాయణఖేడ్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో కంప్యూటర్ విద్యబోధనకు ఏర్పాట్లు చేసి కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు.

ఒక్కో పాఠశాలలో సుమారు 900మంది చిన్నారులు చదువుతున్నారు. ఆరవ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ సహకారంకు తోడు తాను కొంత సహకారం అందిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేయించారు. పాఠశాలకు ఒకరు చొప్పున కంప్యూటర్‌ను బోధించే అద్యాపకులను నియమించారు. వారికి స్వచ్ఛంద సంస్థ సహకారంతో వేతనం చెల్లించే విధంగా కృషి చేశారు.కంప్యూటర్ ఎడ్యుకేషన్, త్రీడీ క్లాసులు, హెల్త్, యోగా, సమాజంలో ఎలా ఉండాలి తదితర అంశాలపై విద్యార్థులకు మూడునెలల శిక్షణ ఇస్తారు. క్రమశిక్షణ, ఆరోగ్యం, నైతికవిలువలు, పర్యావరణపరిరక్షణ, కంప్యూటర్ విద్య బోధన జరుగుతుంది పాఠశాలలకు ఇంటర్‌నెట్ సదుపాయం కూడా కల్పించారు.



ఇందుకు గాను బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ కష్ణ పార్‌శెట్టి ద్వారా పాఠశాలల్లో ప్రత్యేకంగా కంప్యూటర్లను ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు.

**,,కంప్యూటర్ విద్య ఏర్పాటుపై విద్యార్థుల హర్షం,,**

**-కంప్యూటర్ విద్యను అందించడం ఎంతో సంతోషకరం,,**

కంప్యూటర్ విద్య నేర్చుకొని తల్లిదండ్రుల కన్నా కళలను నెరవేర్చడానికి తూర్పాటి నిస్తుంది.

మా పాఠశాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి కంప్యూటర్ బోధన చేయడంతో ఎంతో సంతోషంగా కంప్యూటర్లను విద్యను నేర్చుకుంటున్నామన్నారు. అందుకు మేము సంతోషిస్తున్నాం. చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఎంతో అవసరం. నేటి సమాజంలో ఎదిగేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం అన్నింట్లోనూ ఉపయోగ పడుతుంది. తప్పకుండా సత్ఫలితాలు పొందుతామనారు. మాపై ఎంతో నమ్మకం తో కంప్యూటర్ విద్యను ఏర్పాటు చేసినందుకు కంప్యూటర్ విద్యను నేర్చుకొని మనిషి భవిష్యత్తులో ఉంటామన్నారు.

-వడ్ల గణేష్ చారి ,,9వతరగతి

సౌకర్యాలు చూసి ఆశ్చర్యపోయాం. ప్రైవేట్ పాఠశాల లోటు తీరింది.

ప్రవేట్ పాఠశాల కన్నా దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేది పేద విద్యార్థులు అయినందున వారికి కూడా కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని, తద్వారా జీవితంలో ఎదిగేందుకు తోడ్పాటు కాగలదని భావిస్తున్నా. అందుకే హైదరాబాద్‌కు చెందిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ కష్ణ పార్‌శెట్టి సహకారంతో పట్టణంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రారంభించి కంప్యూటర్ విద్యను అందిస్తున్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలలో రాణించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎంఈఓ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్ పాఠశాలల క్రీడాలు గత మూడు రోజులపాటు నిర్వహించడం జరిగిందని శుక్రవారం బాల్కొండ మండల ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. ఈ క్రీడలలో బాల్కొండ గ్రామంలో గల కేజీబీవీ విద్యాలయం చెందిన విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ లో ప్రథమ బహుమతి, 100 మీటర్ల పరువు పందెంలో ద్వితీయ బహుమతి, సాంస్కృత కార్యక్రమాల్లో, డ్యాన్సులలో బహుమతి గెలుపొందారని ఆయన తెలిపారు. అంతర్ పాఠశాల క్రీడాలలో కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు క్రీడలలో ప్రతిభ కనబరిచి బహుమతులను అందుకున్న విద్యార్థిని, విద్యార్థులకు, క్రీడలలో రాణించే విధంగా కృషిచేసిన సంబంధిత ఉపాధ్యాయులకు, పీఈటీలకు, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, మండల ప్రత్యేక అధికారిని వినోద, బహుమతులను అందుకున్న విద్యార్థులను, కృషిచేసిన ఉపాధ్యాయులకు, ఈటీలకు పిఇటి లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యతోపాటు క్రీడలలో మరింత రాణించే విధంగా కృషి చేయాలని వారు కోరారు.




# గ్రామాలలో డ్రై డే-ఫ్రైడే కార్యక్రమాల నిర్వహణ

**అక్కడ విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, కమ్మర్ పల్లి, ముప్కాల్, బాల్కొండ, పలు మండల కేంద్రాల్లో ఆయా మండలాల ఎంపీడీవోలు, కమ్మర్ పల్లి, చౌటుపల్లి, మోర్తాడ్ ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలలో, బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ ప్రభుత్వ ఆస్పత్తి పరిధిలో ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు పూజ, సుప్రియ, స్వామి, సిహెచ్ఓ సత్యం ఆయా మండలాల ఎంపీడీవోలు విజయ భాస్కర్ రెడ్డి, తిరుమల, వెంకటేశ్వర్లు, ఎంపీఓలు శ్రీధర్, గంగ మోహన్, ఏపీఓ రేణుక, ప్రమీల, కుంట గంగారెడ్డి, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, శుక్రవారం ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ నీటి తొట్టెలను, కుండీలను, పూలలను కూలర్లులను, వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. నీటి తొట్టెలను, కుండీలను, ప్రతిరోజు పరిశుభ్రంగా శుభ్రం చేసి, నీటిని పట్టుకోవాలని ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే సంబంధిత ఆరోగ్య ఉప కేంద్రానికి గాని, ప్రభుత్వ ఆసుపత్రికి గాని తీసుకువచ్చి చికిత్సలు చేయించుకోవాలని ఆస్పత్రులలో పూర్తిస్థాయి మందులునిల్వలు ఉన్నాయని, వైద్యులు సైతం అందుబాటులో ఉంటున్నారని వారు తెలిపారు.



అక్షర విజేత

## కామ్రేడ్ సీతారాం మృతికి నివాళులు



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వర మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి కవిత జిల్లా కమిటీ సభ్యులు అలువాల రవికుమార్ లు మాట్లడుతూ విద్యార్థి దశ లో వామపక్ష ఉద్యమానికి ఆకర్షితుడై అకుంఠిత దీక్ష తో తనకున్న అపారమైన జ్ఞానం తో దేశ రాజకీయాలలో కీలక భూమిక పోషించారు అన్నారు ఎమర్జెన్సీ కాలంలో ఢిల్లీ కి చేరుకొని జవహర్ లాల్, యూనివర్సిటీ లో విద్యనభ్యసించి పూర్తి కాలం కార్యకర్తగా మారి దేశంలో పీడితులకోసం నిలబడ్డా ఉత్తమ పార్లమెంటరీ నాయకుడు ఏచూరి, అన్నారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి దేశ వామపక్ష ఉద్యమానికి అగ్ర నేతగా ఎన్నో సేవలు అందించారు అన్నారు వామపక్ష శ్రేణులకు దిశనిర్దేశం చేసే దానిలో ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు చివరకు తన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థులకు ఇవ్వాలని సంకల్పించిన నేత అని కొనియాడారు ఆయన లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక సంగం నాయకులు స్వర్ణగంటి చంద్రయ్య, కటికల శంకర్, పెయ్యల రవి,గద్దగుటి రాములు, సిపిఎం నాయకులు జెన్నపల్లి జంగయ్య, శేఖర్, జగన్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు,

## నేడు యధావిధిగా కొనసాగనున్న పాఠశాలలు

అక్షర విజేత, ఆర్మూర్ : రాష్ట్ర వ్యాప్తంగా రెండవ శనివారం రోజున పాఠశాలలకు సెలవు దినం లేదని జిల్లా డిఈఓ దుర్గ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యధావిధిగా పాఠశాలలు కొనసాగుతాయని అన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**మహిళ క్యాంటీన్ ప్రారంభోత్సవంలో డిఆర్డిఓ రఘువరన్**



అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం రామన్నపేట గ్రామంలో మహిళ శక్తి పథకంలో భాగంగా వేములవాడ అరుణ అనే ఎస్ హెచ్ జి సభ్యురాలు బ్యాంక్ లింకేజి,వివో ద్వారా 4 లక్షల రుణం తీసుకొని మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేసుకోగా శుక్రవారం డిఆర్డిఓ రఘువరన్ ప్రారంభించారు. రఘువరన్ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి కావలసిన శిక్షణాలు,రుణాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వం ద్వారా అందించే రుణాలు తీసుకొని ఉపాధి పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ చరణ్ దాస్, స్త్రీనిధి ఆర్ఎం భూకైలాశ్,ఏపిఎం రాజయ్య,సీసీలు గంగరాజం,మల్లేశం,ప్రభాకర్,కృష్ణ మోహన్,వివో ఏ పుష్పలత,వివో ఓబి లు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి ప్రగాఢ విప్లవ జోహార్లు అర్పిస్తున్న కార్మిక పార్టీ నాయకులు



అక్షర విజేత,నారాయణఖేడ్ : భారత రాజకీయాల్లో అరుదైన వ్యక్తి సీతారాం ఏచూరి ఎత్తిన జెండాను దించకుండా, నమ్మిన సిద్ధాంతంతో రాజీ పడకుండా అందరి అభిమానాన్ని చూరకొన్న వ్యక్తి ఏచూరి మరణంతో పార్టీ తీరని దుఃఖాన్ని మిగిలిచ్చుకుందని ఆయనకు మనూరు మండల కేంద్రంలో చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ టి యు నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ... సీతారాం ఏచూరి తెలుగు కుటుంబంలో పుట్టడం గర్వకారణంగా భావించాలన్నారు.సుందరయ్య తర్వాత జాతీయ స్థాయిలో ఏచూరి పసిద్ధి చెందినవారన్నారు.విద్యార్థి దశలోనే యూనివర్సిటీ లో ఎస్ ఎఫ్ ఐ అధ్యక్షుడిగా ఎన్నికై ,ఉద్యమాలకు ఊపిరి పోసిన నాయకుడు ఏచూరి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాడే అందరినీ సంఘటితం చేశారు. ఇందిరాగాంధీ రాజీనామా చేసేదాకా కదలనని బిష్మించు కూర్చున్నారు. ఇందిరా గాంధీ రాజీనామా చేయాల్సి వచ్చింది పోరాటం అంటే మడిమతిప్పని వ్యక్తి సీతారాం ఏచూరి లేని పోరాటాన్ని ఊహించలేం సీతారాం ఏచూరి సంపూర్ణ నైపుణ్యత కలిగిన వ్యక్తిబాగా రాస్తారు , బాగా మాట్లాడుతారు. పోరాటంలో పాల్గొంటారు. అందరితో కలిసి పోతారు.కమ్యూనిస్టు మేధావిగా ఉంటూనే ఇతర పార్టీల నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు. ఇండియా బ్లాక్ ను కూడగట్టడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారు.సీతారాం ఏచూరి చనిపోవడం లెఫ్ట్ ఉద్యమాలకు తీరనిలోటు సీతారాం ఏచూరి లేకపోవడం చాలా నష్టం, ఆయన లేరని ఊహించుకోవడమే కష్టంగా ఉంది పార్టీ పట్ల పట్టుదలగా మాట్లాడే సవం కలిగి ఉన్న వ్యక్తి అది ఆయనకే సాధ్యం దేశం అత్యున్నతమైన మేధావిని, పోరాట యోధున్ని , కమ్యూనిస్టును కోల్పోయింది అమృత్ సేన్ సైతం మేధావిగా ఏచూరి నీ గుర్తించారు. జె ఎన్ యు లో గోల్డ్ మెడల్ ప్లస్ త్రీ పొందిన ఏకైక వ్యక్తి సీతారాం ఏచూరితెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి సీతారాం ఏచూరి ముఖ్యమైన పాత్ర పోషించారు.ఏచూరి గారి ఆశయాలకు అంకితమై ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ శాఖ సభ్యులు అరుణ్ కుమార్, రాజ్ కుమార్ కార్మికులు నరసింహులు, ఆంజనేయులు తుకారం, రాములు తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నాం



అక్షర విజేత, ఏర్గట్ల : ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం అన్నారు. శుక్రవారం ఏర్గట్ల మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టి ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి అని, రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాళ్లు, గుడ్లు, టమాటాలతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య అని, ఇదిపక్కా ప్రణాళికతోనే దాడి జరిగిందన్నదని స్పష్టం అవుతుందని అన్నారు. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందని అన్నారు. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసిఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కొన్నం పోరాటాలు కొత్త కాదు ప్రభుత్వము లో మార్పు రాకుంటే దాడులు కొన సాగితే గ్రామ స్థాయి లో మరో సారి ఉద్యమాన్ని నిర్మించి న్యాయం జరిగే వరకు పోరాటం చెసి తీరుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా ఈ కార్యక్రమంలోమాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్న మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు

అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం లోని బాల్కొండ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయాన్ని శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్, విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహిపాల్, బాల్కొండ మండల ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు నిశాంత్ మహారాజ్, ధర్మ సమాజ్ నాయకులు మురళి, ఆత్మ గౌరవ్ సందర్శించి పరిశీలించారు. అనంతరం ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్, మండల అధ్యక్షులు నిశాంత్ మహారాజ్, మురళి మహారాజ్, ఆత్మగౌరావ్ మహారాజ్ మాట్లాడుతూ, బాల్కొండ మండల కేంద్రంలో



గల మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల లో గల వంటలు చేసే వంటగది, విద్యార్థులు భోజనం చేసే భోజనశాల ప్రక్కనే అతిపెద్ద మురుగు నీటి నిల్వ ఉండడం వల్ల విద్యార్థులు దుర్గంధ భరితంలో భోజనం చేయడం జరుగుతుందని, అనారోగ్యానికి గురవుతున్నారని వారు ఆరోపించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించి ప్రతి తరగతి గదిని, ప్లే గ్రౌండ్ను, భోజనశాలను ధర్మా సమాజ్ పార్టీ నాయకులు క్షుణంగా పరిశీలించి, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్, ఎస్ఓ హైమావతి దృష్టికి తీసుకెళ్లి, పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జ్యోతిరావు పూలే పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుందని, విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడాల స్థలం లేదని, తరగతు గదులు, హాస్టల్ వసతి కూడ ఇరుకుగా ఉన్నాయని వారన్నారు. విద్యార్థులు భోజనం చేసే భోజనశాల పక్కనే అతిపెద్ద దుర్గంగా వెలజల్లుతున్న మురుగు నీటి నిల్వ ఉందని వారు ఆరోపించారు. అనంతరం బాల్కొండ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను సందర్శించి సమస్యలను, ఆయా కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్లను, ప్రధానోపాధ్యాయులను, విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమస్యలను పరిష్కరించకపోవడం పట్ల వారు ఆగ్రహంవ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, అధికార పార్టీకి చెందిన బాల్కొండనియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి లు ప్రత్యేక చొరవ తీసుకొని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వెంటనే జ్యోతిరావు పూలే పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్, డిగ్రీ కళాశాలలో, విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని వారు కోరారు. లేనియెడల సమస్యల పరిష్కారానికై ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా, మండల నాయకులు తెలియజేస్తూ హెచ్చరించారు.

అక్షర విజేత

# షరతులు లేకుండా బీడి పెన్షన్ అమలుచేయాలి




**అక్షర విజేత, ఏర్గట్ల :** ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు 2016 నుండి 4016 రూపాయలకు పెంచి పెన్షన్ అమలు చేయాలని బీడి యునియన్ నాయకులు కార్మికులతో కలిసి బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపి ఏర్గట్ల తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా (28 ఫిబ్రవరి 2014 కటాఫ్ డేట్ ని తొలగిస్తూ) బీడీ కార్మికులందరికీ 4016 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలో లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. బీడీ పరిశ్రమను నాశనం చేయడానికి నరేంద్ర మోడీ సర్కార్ బహుళ జాతి సిగరెట్ కంపెనీలతో కుమ్ముక్కై వారికి అనేక సౌకర్యాలు కలిగిస్తూ ఆర్థిక లాభం చేకూర్చడానికి సబ్సిడీలుఇస్తూ బీడీ పరిశ్రమపై ట్యాక్సీలు పెంచి పరిశ్రమను దెబ్బ తీయుటకు కుట్ర చేశారు. అందులో భాగంగానే రాష్ట్రంలో బీడీ కార్మికులకు చేతినిండా పని దొరకడం లేదు. నెలకు 5 రోజుల పని మాత్రమే దొరుకుతుంది. అందులోనూ సరిపడా ఆకు. తంబాకు కూడా ఇవ్వడం లేదు. ఏ పరిశ్రమలు లేని విధంగా ముడి సరుకుని కార్మికులె కొన్ని పద్ధతితో ఆర్థికంగా నష్టపోతున్నారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో చేతినిండా పని కల్పించాలని అనేక ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం పని కల్పించడంలో వైఫల్యం చెంది జీవనభృతి ఇవ్వడానికి అంగీకరించింది. కానీ 2014 ఫిబ్రవరి 28వ తేదీ కట్ అఫ్డేట్ పెట్టి అంతవరకు పనిచేసిన వారికి మాత్రమే జీవన భృతిఇస్తానని ఆంక్షలు విధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎన్నికల ప్రణాళికలో బీడీ కార్మికులకు జీవన భృతి 4016 ఇస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ పరిశ్రమలో బీడీలు చుట్టే, ప్యాకింగ్ చేసే, బట్టి పెట్టే కార్మికులతో పాటు గంపవల కమిషన్ దార్లు, మునింలు, పరిశ్రమలో చేసి ఉద్యోగులందరికీ 4016 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని మోడీ సర్కార్ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఈ నాలుగు కోడ్ లురద్దుచేసి కార్మిక చట్టాలను పునర్దించే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలనివిజ్ఞప్తి చేస్తున్నాం. బీడీ పరిశ్రమపై ఆధారపడే లక్షలాదిమంది మహిళా కార్మికులకు 4016 రూపాయలు జీవన భృతి ఇచ్చిఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మీరు స్పందించకపోతే లక్షలాదిమందిబీడీ కార్మికులు ఆందోళన పూనుకుంటారని గుర్తు చేస్తున్నామన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎంసతేక్క, రాజేశ్వర్ జిల్లా నాయకురాలు, సారా సురేష్, జిల్లా అధ్యక్షులు ఎఐపీకెఎస్ కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎఐపికెఎస్ అశోక్, జిల్లా నాయకులు, బీడీకార్మికులు, లక్ష్మి, సుజాత, మమత, జెమున, మస్తాన్, రాధ, గంగక్క, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సన్మానం చేసిన రోటరీ క్లబ్ యాజమాన్యం

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ యాజమాన్యం వరాలజల్లు**




**అక్షర విజేత గజ్వేల్ :**మర్కూక్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ యాజమాన్యం తరఫున క్లబ్ మెంబర్ సాయి రెడ్డి రాంరెడ్డి మర్కూక్ మండల నూతన పి ఆర్ టీ యు అధ్యక్షులు శ్రీనివాసరావు సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా డిఈఓ ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రోటరీ క్లబ్ యాజమాన్యం మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అభ్యున్నతమైనదని అన్నారు. అదే విధంగా రోటరీ సభ్యులను వారి సేవలు మరువలేనని ఇలాంటి ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని సేవలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మా పాఠశాలలో కంప్యూటర్ లేవు అని తెలుపగానే రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి స్పందించి ఉచితంగా కంప్యూటర్స్ ఇస్తానని హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ జనరల్ సెక్రటరీ బాబు గౌడ్ మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థుల కు పాఠశాలల్లో జరిగే ఆఫ్ ఇయర్లీ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేస్తానని తెలిపారు. అదేవిధంగా బాబు గౌడ్, సాయిరెడ్డి రాంరెడ్డి, ఆధ్వర్యంలో పేద విద్యార్థిని విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ చేస్తామని ఉత్సాహంతో ముందుకు వచ్చి తెలపడం సంతోషకరమని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక శోభాయాత్ర జరుపుకుందాం

**ప్రశాంత వాతావరణంలో విగ్రహాల నిమజ్జనం చేద్దాం**

**మద్యం సేవించి రెచ్చగొట్టే విధంగా వ్యవహరించొద్దు**

**డీజేలు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు**



**అక్షర విజేత గజ్వేల్ :**శాస్త్ర ప్రకారం వేద పండితులు ప్రకటించిన విధంగా సోమవారం గజ్వేల్ పట్టణంలో వినాయక నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుందామని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, గజ్వేల్ సిఐ సైదా నాయక్ పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు. మద్యం సేవించకుండా భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య వినాయక నిమజ్జనం జరపాలని, శోభాయాత్రలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్తు, విగ్రహం వద్ద దీపం విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే సమన్వయం పాటిస్తూ ఏ చిన్న సంఘటన జరిగిన తమ దృష్టికి తేవాలని సూచించారు. ముఖ్యంగా ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించొద్దని, స్నేహభావం, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాన్ని పూర్తి చేసుకుందామని తెలిపారు. అలాగే విగ్రహాల ఆర్గనైజర్లు తమకు సూచించిన ప్రదేశంలోనే నిమజ్జనం చేయాలని, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న స్వాగత కార్యక్రమాలకు సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గోల్కొండ నర్సయ్య, వైస్ చైర్మన్ జకియొద్దిన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, గోపాల్ రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, విద్యా రాణి శ్రీధర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఉమర్, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ గుప్త, వేద పండితులు నందబాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ జాబితాను ప్రచురణ




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోస్థానిక గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలలో భాగంగా మల్యాల మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో శుక్రవారం ముసాయిదా ఓటర్ జాబితాను ప్రచురణ చేయడం జరిగిందని, ముసాయిదా ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో సెప్టెంబర్ 21 వ తేదీ లోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీవో స్వాతి ఎం పి ఓ ప్రవీణ్ ప్రకటనలో తెలియజేశారు.

# అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు పెద్దమ్మవాళ్ళ కాలనిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 70క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ డిటి శ్రీనివాస్, ఎఫ్ఐ స్వామీ, ఆర్ఐ తిరుపతి, ఎస్సై నరేష్ కానిస్టేబుల్స్ ప్రసాద్ నరసింగరావు కలిసి పట్టుకొని స్థానిక మల్యాల సివిల్ సప్లయ్ గోదాం కు తరలించారు.

# ఎక్కడ ఉన్నా ప్రజల క్షేమం కోసమే ఎమ్మెల్యే జారే

**సీఎం రిలీఫ్ ఫండ్ బిల్స్ అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**




**అక్షర విజేత గండుగులపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిత్యం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతూ. నియోజకవర్గం లోని పేద ప్రజల కోసం వైద్య నిమిత్తం హైదరాబాద్ సెక్రటేరియట్ సీఎం రిలీఫ్ ఫండ్. విభాగంలో తన నియోజకవర్గంలో 250 మంది పేసెంట్లకు సంబందించిన బిల్లులను సంబందిత అధికారికి అందించి అతి త్వరలో బిల్లులు అవ్వాలి అని. ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని పేద ప్రజల కోసం నేను అహర్నిశలు కష్టపడతానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## వార్డుల వారీగా ఓటర్ లిస్టు జాబితాను ఏర్పాటు చేయడం జరిగింది

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, వేల్పూర్, కమ్మర్ పల్లి, మెండోరా, భీంగల్,



ముప్కాల్, బాల్కొండ, ఏర్గట్ల, ఆర్మూర్ నియోజకవర్గంలోని, ఆర్మూర్ మండలంలో, నందిపేట్ మండలంలో, మక్లూర్ మండలంలో, ఆలూరు మండలంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల ముందు వార్డుల వారీగా వార్డుల వారీగా ఓటర్ లిస్టు జాబితాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా గ్రామాల కార్యదర్శులు శుక్రవారం తెలిపారు. ఓటర్ జాబితాలో నోటీస్ బోర్డులో అతికించిన వాటిలో ఏమైనా లోపాలు ఉంటే గ్రామపంచాయతీ లో దరఖాస్తు చేసుకుంటే, సరి చేయడం జరుగుతుందని ఆయా గ్రామా పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈనెల 21 లోపు అభ్యంతరాలను తెలియజేయాలని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు కోరారు.

## అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడిగల్ గ్రామంలో శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి గ్రామంలో పర్యటించి, గ్రామస్తుల ద్వారా గ్రామంలో పలు సమస్యలను తెలుసుకుని, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, వేల్పూర్ మండలం పిఆర్ఏ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికీ జరిమానా

**అక్షర విజేత గజ్వేల్ :**గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 10,000/-వేల రూపాయల జరిమాన విధించారులి

ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం చేసుకోవాలి

**అక్షర విజేత ఏర్గట్ల :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ సూచించారు. శుక్రవారం మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల యువజన సభ్యుల శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా క్రమ పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనం చేయాలని కోరారు. ఈ నెల వరుసగా 16,17,18 తేదీలలో మండల కేంద్రంలోని గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఎలాంటి వివాదాలకు తావుఇవ్వరాదని చెప్పారు. నిర్ణీత సమయంలో కార్యక్రమాలన్నీ ముగించాలని అల్లర్లకు, గొడవలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఇందుకు ప్రతి వినాయక మండపాల బాధ్యులు సహకరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, వినాయక యువజన సంఘాలు, జీపీ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, ఎర్గట్ల ఎస్ఐ రాము, కానిస్టేబుల్ లు తిరుమలేశ్, గంగాధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు క్రీడ దుస్తుల అందజేత

**అక్షర విజేత, ఆర్మూర్ :** హైదరాబాద్ లోని కూకట్ పల్లి రమ్య గ్రౌండ్స్ లో ఈనెల 14, 15 తేదీల్లో జరిగే 43వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుగా, బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన మోర్తాడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న శిక్షణ శిబిరానికి, శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగింపు క్రీడల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానస సేవా స్వచ్ఛంద సేవసంస్థ చైర్మన్ మానస గణేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ క్రీడల ముగింపు శిక్షణ కార్యక్రమంలో మానస స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మానస గణేష్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. వారి తరుపున వాటిని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు రవీందర్, రవి రాజ్, రాము, దీపిక, అనిత, భూలక్ష్మి,శ్యామ్ ప్రధాన కార్యదర్శి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం నిజామాబాద్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే షీటీంకు సమాచారం అందించాలి

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండలోని మైనార్టీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో సైబర్ క్రైమ్ పై విద్యార్థిని, ఉద్యోగినిలకు, మహిళలకు, ఈవ్ టీజింగ్, పోకిరిల బెడద, వేధింపులు పై షీటీం ఆర్మూర్ పోలీస్ శాఖ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం కానిస్టేబుల్ విగ్నేష్, సుమతి మాట్లాడుతూ, విద్యార్థినిల పట్ల, మహిళల పట్ల, మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా వేధించిన ఈవ్ టీజింగ్ టీజింగ్కు పాల్పడిన, పోకిరిలు వేధించిన, వెంటనే షీటీంకు సమాచారం ఇస్తే, సకాలంలో పోలీసులు వచ్చి మహిళలకు విద్యార్థినిలకు, మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించడమే కాకుండ, వేధించే వారిని కఠినంగా శిక్షిస్తామని వారు తెలియజేశారు. 100 డయల్ కు వెంటనే సమాచార అందించాలని లేదా 8712659795 కు సమాచారం అందిస్తే పోలీసులు అండగా నిలిచి రక్షణ కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ స్కూల్ ను సందర్శించిన ఏసీపీ పురుషోత్తం రెడ్డి.

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒకటవ వార్డులో గల హరిజన వాడ లోని ఎంపీపీఎస్ లో శుక్రవారం జరిగిన క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, సిఐ సైదా, కాంప్లెక్స్ హెచ్ఎమ్ శ్రీనివాస్ రెడ్డి, 13 వ వార్డ్ కౌన్సిలర్ షహనాజ్ సమీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఆవరణ ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, విద్యార్థులు చాలా క్రమశిక్షణతో ఉన్నారని అన్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఉపాధ్యాయులను







అభినందించారు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉండి పాఠశాల అభివృద్ధిలో పాల్పంచుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు కావలసిన టై, బెల్ట్, నోట్బుక్స్ పంపిణీ చేసిన దాతలను అభినందించారు. రాబోవు రోజుల్లో పోలీసు వారి పూర్తి సహాయం పాఠశాలకు ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత, కైరున్నిసా, ఏఏపిసి ఛైర్మన్ రేణుక, సీఆర్ పిలు స్రవంతి, చంద్రశేఖర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అభివృద్ధి పనులకు ఈవోకు బాధ్యతలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు ఇ -ప్రొక్యూర్మెంట్ ద్వారా చర్యలు తీసుకొనుటకు తదుపరి అభివృద్ధి పనులు మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా నిర్వహించుటకు శుక్రవారం కమిషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ధ్యాన మందిరము నందు నిర్వహించిన మాస్టర్ ప్లాన్ కమిటీ సభ్యుల సమావేశం నందు కమిటీ సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి చర్యలు తీసుకోవడానికి తీర్మానించి ఆమోదించారు.సమావేశం నందు హాజరైన కమిటీ సభ్యులు చీఫ్ ఇంజనీర్ దేవదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్,అడిషనల్ కమిషనర్-2 దేవదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్,సూపరింటెంటింగ్ ఇంజనీర్ దేవదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్,స్థపతి దేవదాయ ధర్మాదాయ శాఖ



హైదరాబాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవదాయ ధర్మాదాయ శాఖ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ, రామకృష్ణారావు కార్యనిర్వాహణాధికారి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు,డాక్టర్ టి జితేంద్ర ప్రసాద్ ప్రధాన అర్చకులు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు పాల్గొన్నారు.





# ఇంజనీరింగ్ కాలేజీగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను, ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయడాన్ని స్వాగతిస్తున్నమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ తెలిపారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజిగా అప్గ్రేడ్ చేయాలని 2022 సంవత్సరం నుండి నేటి వరకు పి.డి.ఎస్.యు వరుసగా ఆందోళన కార్యక్రమాలు చేసిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి ఇంజనీరింగ్ కాలేజి అనేది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల ఆకాంక్ష అని తెలిపారన్నారు. ఉమ్మడి నిజామబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులకు ఉపయోగకరమని పి.డి.ఎస్.యు గా ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ప్రభుత్వం నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీ గా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పడడం ద్వారా నిజామబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేద విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ టెక్నికల్ ఎడ్యుకేషన్




అందుతుందన్నారు. ఇది పి.డి.ఎస్.యు నాయకత్వంలో పోరాడిన పాలిటెక్నిక్ విద్యార్థుల విజయం అని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజీ అప్గ్రేడ్ చేయడానికి కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారికి ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ఇంజనీరింగ్ కాలేజ్ అప్గ్రేడ్ సంబంధించిన నిధులను విడుదల చేసి, ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల పి.డి.ఎస్.యు విద్యార్థి నాయకులు శ్రీకాంత్, మహేష్, తరుణ్, కోఫ్లీ, నిఖిల్ పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్ కు సన్మానం



అక్షర విజేత, ఏర్గట్ల : ఏర్గట్లలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ వృత్తి రీత్యా బదిలీపై బోధన్ వెళ్తున్న సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ శ్రీలత, ఆర్ఐ సదానంద్, సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఆర్టీవో...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ లోని పెంచికల్ పహాడ్ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆర్టీవో శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబుతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలలో కోళ్లఫారం నుంచి వస్తున్న వాసన సమస్యను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. తాహశీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో నీలిమ, సీఐ నరసింహులు, ఆర్ ఐ గోపరాజు, సెక్రటరీ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సువర్ణ పాల్గొన్నారు.



# అందరికీ విద్య ,ఉపాధి కల్పనకై ఉద్యమించాలి:

**-ప్రముఖ జర్నలిస్టు, ఆర్థిక విశ్లేషకులు పాపారావు.**

**అక్షరవిజేత,కరీంనగర్:**భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు కరీంనగర్ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ జర్నలిస్ట్ పాపారావు, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, సాహితి జూనియర్ కాలేజ్ చైర్మన్ ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు భవిష్యత్ కృషి చేయాలని అన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో ఉందని, అన్నారు. విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోని అంశం అనీ, కేంద్రం పూర్తిగా రాష్ట్రాల హక్కులను లాగేసుకుని విద్యపై పూర్తి నియంత్రణ చేస్తుందని,ఇది పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో మూడవసారి బిజెపి స్వతాహాగా అధికారం చేపట్టేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ సీట్లు గెలవలేకపోయిందని, దేశ రాజకీయాలకు బిజేపి కేంద్రంగా చేసుకున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో చావుదెబ్బ తిన్నదని, అయోధ్య రామమందిరంతో అధికారం చేజిక్కించుకోవాలనుకున్న బిజేపి రామమందిరం నిర్మించిన నియోజకవర్గం ఫైయిజాబాద్ లోనే ఘోరంగా విఫలమైందని, ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి మంచి ప్రభావాన్ని చూపిందని, ప్రతిపక్ష పార్టీలపై విస్తృత దాడులు, కేంద్ర సంస్థల దుర్వినియోగం, ధనబలంతో ఈ ఎన్నికలు జరిగాయన్నారు. ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించి, ఎన్నికలకు ముందు ఇద్దరు ముఖ్యమంత్రులు జైలు పాలయ్యారనీ, ఎన్నికల్లో మోడీ చేసీన మతపరమైన ఉగ్రవాద వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం ఉదాసీనంగా, ఏకపక్షంగా వ్యవహరించిందిన్నారు.

విద్యా పరిరక్షణకై ఉద్యమిద్దాం

యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి,




మాదం తిరుపతి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది కానీ రాష్ట్రంలో ఇంత వరకు విద్యాశాఖ మంత్రి లేరని సమస్యలన్నీ పేరుకుపోయి పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభమయ్యాయి. నూతన విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడంలో గందరగోళం నెలకొందని పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే అందిస్తామని చెప్పినప్పటికీ, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇండెంట్ తీసుకోవడంలో లెక్క తప్పిందన్నారు, ఫలితంగా మండలాల్లో పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందలేదనీ, మరోపక్క యూనిఫామ్ కుట్టించేందుకు ప్రభుత్వం తక్కువ ధర చెల్లించడంతో పూర్తిస్థాయిలో యూనిఫామ్ అందుబాటులోకి రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంకా యూనిఫాం పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరత తీవ్రంగా వేధిస్తుందని, రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ హైస్కూళ్ళు మరియు ప్రాథమిక పాఠశాలల్లో టాయిలెట్స్, మంచినీటి వంటి సమస్యలు అలాగే ఉన్నాయి. గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని ఆశ్రమ పాఠశాలల్లో, కేజీబీవీల్లో, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో ప్రభుత్వం ఇస్తున్న చార్జీలతో మెనూ నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి, కానీ విద్యార్థుల మెనూ చార్జీలు మాత్రం 2017 నుంచి ఏమాత్రం పెరగలేదన్నారు. గత ప్రభుత్వం పెంచాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదని, పాఠశాలల్లో, కళాశాలల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా కొన్నిచోట్ల నత్తనడకన సాగుతోన్నాయి. మరికొన్ని చోట్ల పూర్తిగా ఆగిపోయింది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయవలసిన అవసరం ఉంది జిల్లాలో ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది కొరత చాల ఉంది మరోపక్క విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో రేషనలైజేషన్ పేరుతో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలు, తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను విలీనం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు కాంటింజెన్సీ నిధులు సకాలంలో అందడం లేదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు గెస్ట్ ఫ్యాకల్టీలతో నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో అధ్యాపకుల నియామకం చేపట్టాల్సిన అవసరం ఉంది, ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాల్లో తీవ్రమైన మౌలిక సదుపాయాల కొరత బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాలు మొత్తం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారన్నారు, కొన్నిచోట్ల ఎస్సీ గురుకులాలు కూడా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని, అద్దె భవనాల్లో మంచినీరు, టాయిలెట్స్, క్రీడా స్థలం వంటి మౌలిక సదుపాయాల కొరత ఉంది రాష్ట్రంలో సంక్షేమ విద్యాలయాలు మెనూ చార్జీలు పెంచవలసిన అవసరం ఉందని నాణ్యమైన పౌష్టికాహారం అందక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఫుడ్ పాయిజన్ ఘటనలు సంభవిస్తున్నాయని, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలకు, గురుకులాలకు సకాలంలో డైట్ బిల్లులు ఇవ్వని కారణంగా రెగ్యులర్ మెనూ అందించడంలో అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఆర్, మధు, రాజేష్, సూరి, సహా కార్యదర్శిలు నగేష్, రంగస్వామి, వీరబాబు, వెంకటేష్, తిరుపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్ గణేష్ నాయకులు నీలిమ, అనురాధ, శేఖర్ , సురేష్, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.